మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మెగా డీఎస్సీ (ఎస్జీటీ అండ్ స్కూల్ అసిస్టెంట్ - అన్ని సబ్జెక్టులు) పరీక్షలకు సిద్ధమవుతున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన బీసీ, ఈడబ్ల్యూఎస్ (ఈబీసీ), ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు బిసి స్టడీ సర్కిల్ ఉచిత ఆన్‌లైన్ శిక్షణను అందిస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ఇంగ్లీషు మీడియంలలో అందుబాటులో ఉండే ఈ శిక్షణకు టెట్‌లో ఉత్తీర్ణులైన వారు అర్హులు. టెట్ మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల జాబితాలు, టెట్ మార్కుల జాబితా, కుల ఆదాయ ధృవపత్రాలు (రూ.2 లక్షల లోపు), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో శ్రీకాకుళం పట్టణంలోని 80 ఫీట్ రోడ్, టీడీపీ భవనం వెనుక ఉన్న బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 7382975679, 9295653489 నెంబర్లను సంప్రదించగలరని సూచించారు.

జిల్లాలో మెడికల్ మాఫీయా...!

- బలైపోతున్న రోగులు - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పలాస : వైద్యో నారాయణ హరి...ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం ఆ నానుడి ఎప్పుడో సరి.. ఇప్పుడు వైద్యో నారాయణో బలిగా మారిపోయింది. జిల్లాలో విచ్చలవిడిగా మెడికల్ మాఫీయా జరుగుతూ రోగులు బలి అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తుంది. వైద్యంలో మెడికల్, సర్జికల్, గైనిక్ అనే మూడు విభాగాలు ఉన్నాయి. మెడికల్ విభాగంలో పరిశీలిస్తే అయినదానికి కాని దానికి రోగులకు వేల రూపాయలు ఖరీదు చేసే మెడికల్ పరీక్షలు ఇది చాలక ఎక్స్‌రేలు. దీనికి తోడు స్కానింగ్‌లు తీయడం పరిపాటిగా మారిపోయింది. చిన్నపాటి దగ్గు జ్వరంతో రోగి ప్రైవేటు వైద్యుని వద్దకు వెళ్తే.. తీక్షణంగా పరీక్ష చేసి రక్తంలో ఉన్న ప్లేట్‌లెట్స్ తగ్గిపోయాయని వెంటనే చికిత్స చేయకపోతే ప్రాణానికే ప్రమాదమంటూ రోగికి మంచం ఇచ్చి చికిత్స ప్రారంభిస్తారు. రోగం తగ్గుముఖం పట్టినా.. వారం రోజుల వరకు చికిత్సను పొడిగించి లక్షలాది రూపాయలు వసూలు చేసి రోగిని సాగనంపుతారు. వీరు వసూలు చేసిన బిల్లులో రోగులకు తెచ్చే దళారులకు కొంత మొత్తం చెల్లిస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. రోగం ముదిరిన రోగి ఇంటికి చేరిన తరువాత వైద్యులకు చెల్లించే డబ్బులకు ఉన్న కొద్దిపాటి చెక్కా ముక్కా భూమిని అమ్మవల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇక సర్జికల్ విభాగంలోకి వస్తే రోగికి పరీక్షలు చేయించిన వైద్యులయిన దానికి కాని దానికి ఆపరేషన్లు అవసరమని భయపెడుతుంటారని విమర్శలున్నాయి. మందులతో నివారించే పరిస్థితులు ఉన్నప్పటికీ అటువైపుగా వైద్యం చేయక కేవలం డబ్బులకోసం ఆపరేషన్లు చేయడం సర్వసాధారణమైపోయిందని కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కూడా దళారులదే పైచేయి. వారి పరిస్థితి ముగ్గురు రోగులు.. ఆరు ఆపరేషన్లుగా వర్ధిల్లుతోంది. మూడోది గైనిక్ విభాగానికి వస్తే నాలుగు దశాబ్దాల కిందట ఏడు నుంచి పదిమంది పిల్లలకు జన్మనిచ్చినా మంత్రసాని ద్వారా గాని.. ఇంటిలో పెద్దల ద్వారా గాని సుఖప్రసవం అయ్యేవారు తల్లులు. అయితే ప్రస్తుతం నూటికి 90శాతం గర్భిణీలు ప్రసవం కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే.. వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి బిడ్డ అడ్డంగా తిరిగిందని... ఉమ్మనీరు తగ్గిపోయిందని తక్షణమే ఆపరేషన్ చేయకపోతే పెద్ద ప్రాణానికి ప్రమాదమంటూ వారి బంధువులకు భయపెట్టి ఆపరేషన్ దిశగా ప్రేరేపించడం సర్వసాధారమైపోయిందని విమర్శలు ఉన్నాయి. మరో పదిశాతం గర్భిణీలు ఒకటి రెండు రోజుల్లో ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లవలసి ఉండగానే ఇంట్లో గాని.. బస్సుల్లో.. రైల్లో, 108లో సుఖ ప్రసవం అయి తల్లిబిడ్డ క్షేమంగానే ఉంటున్నారు. ఇక్కడ చెప్పుకో దగ్గ విషయమేమిటంటే ఇలా ఆసుపత్రికి ప్రసవం కోసం వెళ్లకపోయిన వారు ఇంట్లో ప్రసవిస్తూ క్షేమంగానే ఉండడం గమనార్హం. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల ఒక ప్రసూతి వైద్య శాలలో తన ఆసుపత్రికి ఆటో ద్వారా గర్భిణీ స్త్రీకి తెచ్చిన డ్రైవరుకు అడగకపోయినా 1000 రూపాయలు, దళారీకి 5వేల రూపాయలు నజరానగా ఇవ్వడం అనవాయితీగా మారిందని విమర్శలు వస్తున్నాయి. ఇటీవల దేశ వ్యాప్తంగా ఇండియా టుడే నిర్వహించిన ఒక సర్వేలో 47శాతం గుండె ఆపరేషన్లు అవసరం లేకుండానే వైద్యులు నిర్వహించారని విస్తుపోయిన నిజాలను వెల్లడించింది. కాగా జిల్లాలో సుమారు 130 ప్రైవేటు ఆసుపత్రులు ఉండగా కొన్ని ఆసుపత్రులు మాత్రం ఈ దోపిడీకి మినహాయింపు ఉందని తెలుస్తుంది. కొంతమంది వైద్యులు నిజాయితీగా వైద్యం చేస్తూ రోగుల మనస్సులను దోచుకుంటే ఎక్కువ శాతం మంది వైద్యులు రోగి నుంచి సర్వం దోచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు మెడికల్ షాపులు కూడా ప్రైవేటు వైద్యులకు కల్పతరువుగా ఉన్నాయి. ప్రతీ ప్రైవేటు ఆసుపత్రి ఆవరణలో వైద్యునికి సంబంధించి మెడికల్ షాపు ఉండడం సర్వసాధారణం. రోగి నుంచి వైద్యం కోసం వసూలు చేస్తున్న ప్రతి పైసా తనకే చెందాలని కొంతమంది వైద్యులు భావిస్తూ వైద్య రంగాన్ని వ్యాపార రంగంగా మారుస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు వైద్యరంగానికి పెద్దపీట వేయకపోవడం ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో నడిపించకపోవడం వలనే ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు తక్కువ సమయంలోనే ఆర్థికంగా బలపడే విధంగా ప్రభుత్వమే అవకాశం కల్పిస్తుందన్న ఆరోపణలున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణపై ప్రభుత్వ నిఘా కొరవడడం కూడా దీనికి ఒక కారణమని చెప్పుకోవచ్చు. ఏదిఏమైనా చివరకు బలయ్యేది రోగి మాత్రమే...!

రైల్వే పోలీస్ బేరక్స్ లో నాగుపాము హల్ చల్



విశాలాంధ్ర-పలాస: రైల్వే స్టేషన్ ఆవరణలో గల రైల్వే పోలీస్ బేరక్స్ లో మంగళవారం నాగుపాము హల్ చల్ చేసింది. ఆర్.పి.ఎఫ్ బేరక్స్ లోనికి విధులు నిర్వహించేందుకు ఒక కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ కు వచ్చే సమయంలో పడగ విప్పి బుసలుకొడుతూ ఉన్న నాగుపామును చూసి భయభ్రాంతులకు గురై బయటకు పరుగులు తీసాడు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఈస్ట్రన్ ఘాట్ వైల్డ్ లైఫ్ సొసైటీ ని సంప్రదించడంతో స్నేక్ కాచర్ ఓంకార్ త్యాడి చేరుకుని సుమారు 9 అడుగుల పొడవున్న నాగుపామును చాకచక్యంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

మహిళా సంఘాల జీవనోపాదులకే క్రెడిట్ ప్లాన్

ఏపిఎం పైడి కూర్మారావు



విశాలాంధ్ర-మందస: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సెర్ప్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతంలో పేద మధ్యతరగతి మహిళా సంఘ కుటుంబాల జీవనోపాదులను మెరుగుపరిచే ఉద్దేశంతోనే అదే గ్రామంలో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న విద్యావంతులు, ఉత్సాహవంతులు అయిన మహిళా ఎన్యుమరేటర్ల ద్వారా అన్ని సంఘాలకు వార్షిక క్రెడిట్ ప్లాన్ ను తయారు చేయిస్తున్నట్లు వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం మండలం సరియాపల్లి పంచాయతీలో బంజీరు జగన్నాథపురం గ్రామంలో సంఘం వారి సభ్యురాలకు చెందిన ప్రతీ కుటుం బానికి తమ జీవనోపాదులను మెరుగుపరుచుకోవడానికి చేపట్టిన క్రెడిట్ ప్లాన్ తయారీను పరిశీలిస్తూ మాట్లాడారు. 2025బి26వ ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రుణం నుండి కనీసం 70 శాతం ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు మీనాక్షి, ముఖలింగం తో పాటు వి.వో.ఏ.రేవతి భీమారావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పలాస: అగ్ని ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టాలని అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు అన్నారు.అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా , రెండవ రోజు మంగళవారం పలాస కాశీబుగ్గ పుర వీధుల్లో వాహనంలో తిరుగుతూ అగ్ని ప్రమాదాలకు గల కారణాలు వాటి నివారణ చర్యలు ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను వాణిజ్య సముదాయములకు, ప్రజలకు, వాహన దారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ మెయిన్ రోడ్ లో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర-పాతపట్నం: మే 15 నుండి 18వ తేదీ వరకు తిరుపతిలో జరగనున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. జాతీయ మహాసభల గోడ పత్రికను పాతపట్నం నియోజకవర్గం నాయకులతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ప్రధాన మోడీ మాటలన్నీ నీటి మూటలేనని ఎద్దేవా చేశారు. దేశంలో ఎన్నికల సంస్కరణలు జరగాలని, సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ నాయకులు ఆచారి, త్రినాథ్, రాజా, సింహాచలం, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్ సమీపంలో వెంగళ రావు కాలనీ వద్ద మంగళవారం ఉదయం రైలు ఢీకొని ఒకరు మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు బూర్జ మండలం పాలవలస గ్రామానికి చెందిన శ్రీనివాసరావు(44)గా గుర్తించినట్లు జిఆర్పిఎస్ ఐ మధుసూదనరావు తెలిపారు. శ్రీనివాసరావు రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

అగ్నిమాప అధికారి అశోక్



విశాలాంధ్ర-రణస్థలం: ఫైర్ వారోత్సవా లలో భాగంగా మంగళవారం రణస్థలం లో సూర్యస్కూల్ జంక్షన్, తహశీల్దార్ కార్యాలయం జంక్షన్ మరియు సర్కిల్ ఆఫీస్ జంక్షన్ వద్ద రణస్థలం అగ్నిమాపక సిబ్బంది స్కూల్ సేఫ్టీ మరియు హౌస్ హోల్డ్ సేఫ్టీ నకు సంబందించిన కరపత్రాలను పంపిణి చేసి అక్కడున్న వారికీ వాటి గురించి వివరించారు. తదుపరి శ్రీ రామాంజనేయ థియేటర్ రణస్థలంలో అక్కడ ఉన్న సిబ్బంది, ప్రజలకు థియేటర్ నందు తీసుకోవలసిన జాగ్రత్తగా పట్ల అవగాహన కల్పించటం, వారికీ కరపత్రాలు ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి పైల అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన నాటుసారా, మద్యం బాటిళ్లు ధ్వంసం

విశాలాంధ్ర-సోంపేట: ఇటీవల కాలంలో సోంపేట ఎక్సైజ్ అధికారులు,సిబ్బంది నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన 477 లీటర్ల నాటుసారా, 41లీటర్ల మద్యాన్ని, రెండున్నర లీటర్ల టిన్‌బీర్లను మంగళవారం సోంపేట ఎక్సైజ్ స్టేషన్ సమీపంలో అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. అలాగే సోంపేట, కంచిలి, మందస మండలాల్లో నాటుసారా కేసుల్లో పట్టుబడిన 39మంది ముద్దాయిలను ఆయా మండలాల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌ల వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు. పలాస ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.వి.గోపాలకృష్ణ, సోంపేట ఎక్సైజ్ సీఐ కె.బేబి, విఆర్వో భానుచందర్ తదితరుల సమక్షంలో మద్యాన్ని ధ్వంసం చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికై కట్టుబడి ఉన్నాం...

- 10 నెలల్లో 450 కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం వెచ్చించింది

- ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: సుమారు 30 సంవత్సరాలుగా పాతపట్నం మండలం,అచ్యుతాపురం, అంతరాభ, చంగుడి, నరాలి, అప్పొజి పేట,మాకనాపల్లి గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని గత ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం 3.05 కోట్ల రూపాయలు పి.ఆర్ నిధులతో బి.టి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఈ రహదారి నిర్మాణంతో 6 గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. అలాగే ఇచ్చిన హామీని 10 నెలల లోపే పూర్తి చేసుకున్నందుకు ఈ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘన స్వాగతం పలికారు,శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికై కట్టుబడి ఉన్నానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే సుమారు 450 కోట్ల రూపాయలు పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధికై కేటాయించిందని తెలిపారు. పాతపట్నం చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతీ గ్రామానికీ రహదారి నిర్మించడం జరుగుతుందని, డోలిమోత లేని గిరిజన గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గ్యాంగ్ నేరస్తులను అరెస్టు చేసిన కాశీబుగ్గ పోలీసులు

- ఆంధ్ర సహా ఇతర రాష్ట్రాలలో నిందితులపై 140 కేసులు నమోదు



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో నమోదైన ప్రాపర్టీ కేసులలో పట్టుబడిన నిందుతులను కేసు దర్యాప్తులో భాగంగా, విచారణ చేయగా సదరు నేరస్తులు శ్రీకాకుళం జిల్లాకు సంబందించి కాశీబుగ్గ, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట, ఇచ్చాపురం పోలీసు స్టేషన్లు లోను14 కేసుల్లో, అదేవిధముగా ఒడిశా, రాజస్థాన్,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం లోను 32 నేరములు చేసినట్లు అంశం పై మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించి కేసు వివరాలు వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో 140 ఇంటి కన్నపు దొంగతనాలకు పాల్పడి 32 కేసుల్లో కేసులలో అరెస్ట్ కాబడి ఇంకను 108 అరెస్ట్ కాబడి రికవరి ఇవ్వవలిసింది. దర్యాప్తులో భాగముగా శ్రీకాకుళం జిల్లాకు సంబందిచి కాశీబుగ్గ, మందస, వజ్రపుకొత్తూరు, సోంపేట, ఇచ్చాపురం పోలీస్ స్టేషన్ల లోనూ, మరియు ఒడిశా రాష్ట్రం లోని పర్లకెముండీ పొలిసు స్టేషన్ కు సంబందించిన చోరీ సొత్తును రికవరీ చేయడం జరిగింది. తె.14.03.2025దిన పిర్యాది పాడి చంద్ర శేఖరరావు, శివాజీనగర్ కాశీబుగ్గ, అను అతను తనకుటుంబం తో బందువుల పెళ్ళికి వెళ్ళినప్పుడు, తమ ఇంటికి తాళం వేసి వెళ్లారు. మరలా తె. 15.03.2025 దిన తిరిగి వచ్చి చూడగా, తమ ఇంటి తలుపు తాళాలు పగలగొట్టబడి, తలుపులు తెరిచి వుండి, చూడగా ఇంటిలోపల బీరువాలో ఉంచిన సుమారు 3 కేజీల వెండి వస్తువులు ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు పిర్యాదు చేశారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్, మొగిలిపాడు కూడలి వద్ద, కాశీబుగ్గ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బందికి రాబడిన ముందస్తు సమాచారం మేరకు తే.15.04.2025 దిన మధ్యాహ్నం సుమారు 10.00 గం,ల సమయములో వాహనములు తనిఖీ చేయుచుండగా, గొప్పిలి వైపు నుండి లారీపై ముగ్గురు అనుమానితులు వస్తుండగా, లారీని ఆపి, వారిని అదుపులోనికి తీసుకొని విచారించి, పైన తెలిపిన కేసు ప్రాపర్టీ తో పాటు లారీని కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు.

ప్రభుత్వ బడిని బలోపేతం చేద్దాం ...

యుటిఎఫ్ మండల అధ్యక్షులు గణపతిరావు



విశాలాంధ్ర-టెక్కలి: ప్రభుత్వ బడిని బలోపేతం చేద్దాం అనే శీర్షిక ను యుటిఎఫ్ మండల అధ్యక్షులు వి గణపతిరావు ఆధ్వర్యంలో టెక్కలి, నందిగాం మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులతో స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లండ బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడిని కాపాడుకోవడంలో మనందరం భాగస్వాములు కావాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా తగ్గుతుందని ఈ పరిణామ ఇలా కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని కాబట్టి ఉపాధ్యాయ మిత్రులందరికీ గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ బడికి పేద మధ్యతరగతి విద్యార్థులు మాత్రమే వచ్చి విద్య నేర్చుకుంటున్నారని వారి విద్యాభివృద్ధికి పాటుపడవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచి ప్రభుత్వ బడిని కాపాడుకోవలసినటువంటి బాధ్యత మన అందరిపై ఉందని ముఖ్యంగా యుటిఎఫ్ కార్యకర్తగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థులను బడిలో షేర్చే కార్యక్రమములో భాగస్వాంలు కావాలని తదనుగుణంగా పాఠశాలలను కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన కామ్రేడ్ ధర్మారావు దవల వైకుంఠరావులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టెక్కలి, నందిగాం,కోటబొమ్మాలి, సంతబొమ్మాలి మండల శాఖలు వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు. గ్రేట్ టు ప్రధానోపాధ్యాయులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారి ఇరువుల సేవలను కొనియాడుతూ దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి శంకర్రావు, టెక్కలి మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వైకుంఠ రావు, జిల్లా అధ్యక్షులు కే కామేశ్వరరావు, సీనియర్ నాయకులు వి సింహాచలం, ఎస్ రాంబాబు, కుమారస్వామి, నందిగాం మండల అధ్యక్ష కార్యదర్శులు వై గణపతి రావు, కే కుమారస్వామి, బి అరుణ కుమార్, ఎం శివకుమార్, అప్పలస్వామి, రాజా, రమణ, రఘు, విజయ కుమార్ తదుతరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట



విశాలాంధ్ర-కొత్తూరు: వైకాపా అధికారంలో ఉన్న సమయంలో ధీటైనా ప్రతిపక్ష నాయకునిగా అధికార పార్టీ చేస్తున్న అరాచకాలను ఎదుర్కొని సమస్యలపై పోరాడినందుకు గాను నాడు వైకాపా ప్రభుత్వం పెట్టిన కేసులకు సంబంధించి కోర్టు వాయిదా సందర్బంగా కొత్తూరు న్యాయస్థానానికి. శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి. టిడిపి యువనేత. సాగర్ అలానే పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఆర్ట్ లో అదరగొట్టిన కంచిలి గురుకుల విద్యార్థులు



విశాలాంధ్ర-కంచిలి: ప్రెస్ నోట్: కంచిలి వరల్డ్ ఆర్ట్ డే సందర్భంగా డాక్టర్ .బి.ఆర్. అంబేద్కర్ గురుకులం . (బాలురు) కంచిలి డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ సంస్థ అధినేత ఫౌండర్ పి. రమేష్ 12 వ ఆల్ ఇండియా చిల్డ్రన్ అండ్ యూత్ ఆర్ట్ కాంపిటీషన్ మరియు ఎగ్జిబిషన్ ఈనెల ఐదవ తేదీన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడలో నిర్వహించారు. జాతీయ స్థాయిలో విద్యార్థుల ఆర్ట్ పెయింటింగ్స్ దానిలో కంచిలి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు 11 మంది విద్యార్థులకు బంగారు పథకాలు కైవసం చేసుకున్నారు మరియు సర్టిఫికెట్ పొందారు. పదిమంది విద్యార్థులు వెండి పథకాలు కైవసం చేసుకున్నారు. సర్టిఫికెట్ పొందారు. 80 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. ఈ విద్యార్థులందరికీ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ బమ్మిడి అప్పారావు చేతుల మీదుగా విద్యార్థులకు మంగళవారం వరల్డ్ ఆర్ట్ డే సందర్భంగా అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ డి.మల్లికార్జున రావు పైల గణపతి రావు తదితర సీనియర్ ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ప్రిన్సిపాల్ కు ఆర్ట్ ఉపాధ్యాయుడు డిక్కల మన్మధరావు కు జాతీయ బాల ఉత్తమ చిత్రకళ అవార్డు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు మరియు సర్టిఫికెట్ అందజేశారు ఈసందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు . ఉపాధ్యాయులు అందరూ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది గేదెల జయరామ్ సూపర్డెంట్ చే విద్యార్థులకు అందజేశారు. అందరికీ అభినందనలు తెలియజేశారు.

పౌష్టిక ఆహారంపై అవగాహన పెంచుకోవాలి

- పోషణ పక్వాడ పై అవగాహన

- ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శోభారాణి

విశాలాంధ్ర-టెక్కలి: పౌష్టిక ఆహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని టెక్కలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పి శోభారాణి తెలిపారు. మండలంలోని చిన్నారోకాళ్ళ పల్లి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్కవాడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు 1000 రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం, సంరక్షణ పట్ల గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లిలా పౌష్టిక ఆహార లోపాలను తగ్గించడానికి వారి ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమమని పిల్లల జీవితంలో మొదటి 1000 రోజుల పై దృష్టి సారించాలని తెలిపారు. ఇది పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం అని అన్నారు.పిల్లల ఆహార ఆరోగ్యాల అలవాట్లు, వస్తే పదార్థాలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తెలుసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గురించి క్లుప్తంగా వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందించే పోషక విలువలతో కూడిన పదార్థాలను సద్వినియోగ పరుచుకోవాలని ఈ సందర్భంగా శోభారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సూపర్వైజర్ సంధ్యారాణి, అంగన్వాడి సహాయకురలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

19న విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చే పోస్టర్ ఆవిష్కరణ

ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర-పలాస: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లాటినం జూబ్లీ(75) జన్మదిన వేడుకలను ఈ నెల 19న విశాఖలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం పలాస టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష చేతుల మీదుగా చంద్రబాబు జన్మదిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకెళుతున్నారన్నారు. తెలుగుజాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయి తీసుకెళ్లిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా ప్రస్తావించారు. విశాఖలోని హోటల్ దసపల్లాలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఇదిలా ఉండగా మే 28న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.

కొండలను గుట్టలను మింగిన డా.సీదిరి అప్పలరాజు: వైసీపీ అరాచక పరిపాలనలో అప్పటి పలాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు అక్రమాలు అన్ని ఇన్ని కావన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం రాజధాని అవుతుందనే భ్రమను ఉత్తరాంధ్ర ప్రజలలో కల్పించారన్నారు. ఈ నేపథ్యంలోనే పలాసతో పాటు శ్రీకాకుళం ప్రాంతంలోనూ పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి అక్రమాలపై భూ దందాలు, కొండలను గుట్టలను మింగిన సీదిరి అప్పలరాజు పై కూటమి ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలా ఉండగా పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవిని ప్రజలు దూరం చేసినప్పటికీ అతనిలో బుద్ధి రాలేదన్నారు. చివరకు శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసులనే దారుణాతి దారుణంగా దూషించడం ఎంత మాత్రం సరికాదన్నారు. పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతామని చెప్పడాన్ని బట్టి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని రామ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాను గాజువాక పోలీస్ స్టేషన్ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఫిర్యాదు చేయగా పోలీసులు కూడా రసీదును ఇచ్చారన్నారు. అయితే తనకు కావలసింది రసీదు మాత్రమే కాదని.. వైయస్ జగన్ పై ఎఫ్ ఐ ఆర్ తెరవాలని కూటమి ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు.

మదర్ తెరిసా ఫౌండేషన్ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పలాస : రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేసినట్లు వారు అవుతారని మదర్ తెరిసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నర్తు అర్జున్ అన్నారు. మంగళవారం గొల్లల పాలెం గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. లోహరిబంధ, గొల్లలపాలెం, లింబుగాం, బేతాళపురం, ఎల్. కొత్తూరు ఎర్రముక్కం, అంబుగాం గ్రామాల నుండి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని 17 యూనిట్లు రక్తదానం చేశారు.

ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, మదర్ తెరిసా ఫౌండేషన్ ఫౌండర్ నర్తు.అర్జున్, సభ్యులు మరియు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

నేడు తెలుగు నాటక రంగ దినోత్సవం..డా.కుమార్‌నాయక్‌కు కందుకూరి అవార్డు



విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గకు చెందిన జానపద కళాకారుడు, సినీ నటుడు డాక్టర్ కుమార్ నాయక్ కందుకూరి అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1860లో కోరాడ రామచంద్ర శాస్త్రి రచించిన తొలి తెలుగు నాటకం "మంజరి మధుకరియము" .రాజుల పాలన కాలంలో శ్రవణ సహిత దృశ్యరూపక ప్రదర్శనలను రాత్రి వేళలో జనరంజకముగా ప్రజలు ఆస్వాదించేవారని గుర్తు చేశారు.తెలుగుజాతి పితామహుడు కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినం ఏప్రిల్ 16 న తెలుగు నాటక దినోత్సంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2007 నుండి అధికారికంగా ప్రకటించిందన్నారు. అవార్డు గ్రహీత డాక్టర్ కుమార్ నాయక్ 196లో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పట్టభద్రుడై బాల్యంలోనే నాటక రంగం వైపు ఆకర్షితులయ్యారు. 1976 లో పదవ తరగతి ఫేర్వెల్ ఫంక్షన్ లో "కంచం కాదంటుంది "రైతు సమస్యపై నాటికను ప్రదర్శించి తొలి ప్రశంసా పత్రాన్ని ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందుకున్నారు. 1981 లో "కొడుకే పుట్టాలా ?"నాటికలో ప్రతిభకు గాను నాటి కలెక్టర్ బీ.డీ. దానం చేతుల మీదుగా ప్రశంసలు అందు కున్నారు. ప్రోత్సాహంతో ఉత్సాహం పెరిగి అనేక నాటికలు సామాజిక సమకాలిన సమస్యలపై ప్రదర్శిస్తూ నటునిగా, దర్శకునిగా, సందర్భోచిత రచయితగా, న్యాయ నిర్ణేతగా, తనదైన శైలిలో నాటక రంగంలో దూసుకు పోతున్నారు. డాక్టర్ కుమార్ నాయక్ నీతి నీ స్థానం ఎక్కడ ? ,కొడుకే పుట్టాలా ? ,కోయదొర కొంటె దంపతులు, చిలక జోస్యం, దాడి, కొత్త చిగురు, చీడపురుగు, అన్ సీజన్లో అల్లుడు,లంకె బిందెలో లక్కాయి పిక్క, పిడికిలి, భైరవకోన, కంచం కాదంటుంది, ఉత్తంగ తరంగం, చదువురాని సర్పంచ్, విజన్ 420, జాలరి జంగమయ్య, నాటు మందు ,జీవితం, సోది చెబుతాను, ట్రీట్మెంట్, ఆకలికాలం, దుర్దశ , బానహరణం , (రెండు ఒడియా నాటికలు)మూలాఖత్, ఆవాజ్ (రెండు హిందీ నాటికలు) నాటిక, నాటకాలలో నటిస్తూ తనదైన శైలిలో పాత్రకు తగ్గ న్యాయం చేకూర్చి అందరి మన్ననలు పొందారు. డాక్టర్.కుమార్ నాయక్ కు కందుకూరి అవార్డు: తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భముగా నాటక రంగంలో విశేష సేవలు అందించిన, నిష్ణానితులైన ,కళాకారులకు ఏ.పీ. ప్రభుత్వం అవార్డులు ప్రకటించారు. విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో బుధవారం పలాసకు చెందిన డాక్టర్. కుమార్ నాయక్‌కు "పదివేల రూపాయల నగదు తో పాటు , ప్రశంసాపత్రం ఏ.పీ .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సాంస్కృ తిక, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందుకుంటున్నారు. నటు డిగా, దర్శకుడుగా, సందర్భోచిత రచయి తగా, వ్యాఖ్యాతగా, న్యాయ నిర్ణేతగా, నాటక రంగా నికి సేవలు అందిస్తున్నందుకు అవార్డు ను కుమార్ నాయక్‌ను అభినందిస్తున్నారు.

ఇండస్ట్రియల్ కారిడార్‌కు మార్గం సుగమం

అడ్డంకులను అధిగమించేందుకు పలాస ఎమ్మెల్యే కృషి

త్వరలో ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - పలాస : పలాసలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు మార్గం సుగమమం అయ్యింది. ఈ మేరకు మంగళవారం పలాస టిడిపి కార్యాలయంలో ఏపీ ఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, ఇతర అధి కారులు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో చోటుచేసుకున్న అవరో ధాలను ఎమ్మెల్యే శిరీష కృషి ఫలితంగా ఆదిగమించినట్టు ఆమెను కొని యాడారు. రామకృష్ణాపురం సమీపంలో 60.84 ఎకరాల్లో ఏర్పాటుకానున్న ఇండిస్ట్రియల్ కారిడార్ లో పరిశ్రమల ఏర్పాటుకు త్వరలో ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానించు నున్నట్టు ఆమెకు వివరించారు. ఎమ్మెల్యే శిరీషను కలసిన వారిలో సంస్థ డీటీ సర్యనారాయణ, బిల్ కలెక్టర్ తేజేశ్వరరావు, తదితరులున్నారు.

డీజీపురం హైస్కూల్లో వినూత్న పద్ధతిలో పక్షులను రక్షించే కార్యక్రమం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లిపక్షులను రక్షిద్దాంలి అనే వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుత వేసవిలో జలవనరులన్నీ ఇంకిపోవడం వలన త్రాగటానికి నీరు దొరకక పెద్దసంఖ్యలో పక్షులు మృత్యువాత పడుతుండడం జరుగుతోంది. దీనిపై విద్యార్థులలో అవగాహన కల్పించుటకు స్థానిక కుమ్మరివారితో మట్టిపాత్రలు తయారుచేయించి అవి విద్యార్థులు కొనేటట్లు ప్రేరేపించి ఇంటి పైకప్పులో నీటి పాత్రలను ఏర్పాటు చేసినట్లయితే ఎన్నో జీవాజాలాలకు, మూగజీవులకు ప్రాణదానం చేసిన వాళ్ళు అవుతామని ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక బృహత్తరమైన స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని, తద్వారా మనము ఎన్నో జీవరాశులకు ప్రాణదానము చేసినవారము అవుతామన్నారు. విద్యార్థులలో జీవకారుణ్యము, దయాగుణము అనే మంచి లక్షణాలు అలవడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సుమారు 100 మంది విద్యార్థులు ముందుకు వచ్చారు. ముందుకు వచ్చి మట్టి పాత్రలు కొనుగోలు చేసిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్లాస్టిక్ పాత్రలను వాడటం వలన నీరు త్వరగా వేడెక్కటము మరియు కలుషితము జరిగి మూగజీవులకు ప్రాణహాని ఉంటుందనే ఉద్దే శ్యముతో మట్టిపాత్రలను ఎంచుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ వీటిని మీమీ ఇంటి పైకప్పులపై కానీ ప్రహరీ గోడలపై కానీ ఏర్పాటు చేసి, ప్రతిరోజు నిత్యము క్రమము తప్పకుండా వాటిని నీటితో నింపి పక్షులకు ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. మన పాఠశాలలో కూడా 5 చోట్ల ఇవి ఏర్పాటు చేస్తున్నానమనీ తెలియచేస్తూ,మీ ద్వార 8గ్రామాలలో ఈ కార్యక్రమము గూర్చి ప్రజలకు తెలుస్తుందని, మీరు మీతోటి విద్యార్థులకు, గ్రామస్తులకు ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. ఈ ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మీకాంతం, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, రాము, ఉమ, చిన్నారావు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగరు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సిద్ధాంతాలతోనే సుస్థిర సాధికారిత

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలతోనే సుస్థిరమైన సాధికారిత సాధించగలమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం బీవోఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి. అర్జున్ అన్నారు. జాతీయ సామాజిక శాస్త్రాల పరిశోధన మండలి- దక్షిణ ప్రాంతీయ కేంద్రం (ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్సీ) హైదరాబాద్ సహకారంతో వర్సిటీలో సోషల్‌వర్క్, అంబేడ్కర్ అధ్యయన కేంద్రం సంయుక్తంగా విస్మరించిన వర్గాలకు సాధికారిత- సామాజిక పని విలువలపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సెమినార్ మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ తాత్విక దృక్కోణం, సామాజిక న్యాయం, సోషల్ వర్క్ విలువలు తదితర అం శాలను ప్రస్తావించారు. వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మాట్లాడుతూ సమాజంలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకుని వాటి పరిష్కారంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, రాష్ట్ర మానవ హక్కుల ఫోరం ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ, బెజ్జిపురం యూత్ క్లబ్ డైరెక్టర్ ఎం.ప్రసాదరావు, సెమినార్ కన్వీనర్ డాక్టర్ యు.కావ్యజోత్స్న, కో కన్వీనర్ డి.వనజ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన

అగ్నిమాపక శాఖ అధికారి సూర్యారావు

విశాలాంధ్ర - టెక్కలి : అగ్నిమాపక శాఖ వారోత్స వాల్లో భాగంగా సోమవారం మండలంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో అగ్ని ప్రమాదాలు నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమావక శాఖ అధికారి డి సూర్యారావు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న ప్రమా దాలలో అగ్ని ప్రమా దాలు సంభవించి నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అగ్ని ప్రమాదం విషయం తెలియగానే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం అందిం చాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏం చేయాలో తెలుసు కోవాలి, మంటలు వచ్చినప్పుడు నీళ్లు, మట్టి, ఇసక వంటి వాటిని ఉపయోగించి ఎలా ఆర్పవచో అగ్నిమాపక పరికరాలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి దుర్గారావు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హైరింగ్ కేంద్రాల పరిశీలించిన వ్యవసాయ అధికారి సురేష్

విశాలాంధ్ర - జలుమూరు : కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ పరిశీలన నిమిత్తం చల్లవానిపేట మరియు కరవంజ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌లను మంగళవారం వ్యవసాయ అధికారి కే సురేషు పరిశీలించారు. ప్రతి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లో గల వ్యవసాయ పనిముట్లు రైతు సేవా కేంద్రం పరిధిలో అద్దెకు ఇవ్వడానికి గాను ఆ రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు అందుబాటులో ఉంచాలని కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కన్వీనర్ మరియు గ్రూపు సభ్యులకు తెలియజేసారు. రైతులకు సరైన ధరలలో ట్రాక్టర్ మరియు ఇతర వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. మరియు క్లస్టర్ హైరింగ్ సెంటర్ లో ఇచ్చినటువంటి కంబైన్డ్ హార్వెస్టర్లు రైతులకు అందుబాటులో ఉండాలని తెలియజేయడం జరిగింది. స్థానిక వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అర్హులైన వారి ఓటు నమోదు చేయాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : అర్హులైన ప్రతీ ఒక్కరికి కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్ నాగలక్ష్మి అన్నారు. మండల తహశిల్దార్ వెంకట్రావు ఆధ్యక్షతన స్థానిక రోటరీ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్ల ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రొగ్రాంలో ఆమె పాల్గొన్నారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్, ఫారం-6, ఫారం-7, ఫారం-8ల నమోదు పై అవగహన కల్పించారు. ప్రతీ నెలా నియోజకవర్గ స్థాయిలో ట్రైనింగ్ నిర్వహించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. వలసలను గుర్తించాలని, ఓటర్ జాబితా నుండి మృతులను తొలగించాలని అన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా ఎప్పటి కప్పుడు ఓటర్ల జాబితాలు సరి చేసుకోవాలని తెలిపారు. నియోజకర్గంలో నాలుగు మండలాల్లో మొత్తం 2,70,349మంది ఓటర్లు ఉన్నారని వివరించిన ఆర్వో ప్రతీ ఒక్కరి ఓటు నమోదు అంశాన్ని చేర్పులు మార్పులను పరిశీలించాలని కోరారు. వలసల కార్మికులు, మత్సకారులు,విదేశాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించలేకపోతున్నారని, అందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో కవిటి,కంచిలి, సోంపేట తాహశీల్దార్లు రమేష్, మోహనరావు, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బోటు వలలు ధ్వంసంపై జిల్లా అధికారులకు వినతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లక్కీవలస పంచాయతీలో గల గెద్దలపాడు గ్రామంలో ఈనెల 9న బోటు వలలు ధ్వంసం అయ్యాయి. ఈ మేరకు జిల్లా మత్స్య శాఖ అధికారులకు మంగళవారం బోటు యజమాని శ్రీరంగం వీరస్వామి తో పాటు మాజీ సర్పంచ్ శ్రీరంగం రాజులు, మాజీ ఎంపీటీసీ శ్రీరంగం ఎర్రయ్య వినతి పత్రం సమర్పించారు. సముద్రం అలలు తాకిడికి లంగరు వేసిన బోటు వల ధ్వంసమైనందున సుమారు 15 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అధికారులు చేసిన సిఫారసు లేఖను జతపరిచి అధికారులకు సమర్పించినట్లు వారు తెలిపారు. వారితోపాటు మత్స్యకారులు గారయ్య తదితరులు ఉన్నారు.

దివంగత ఎంపీ డా. విశ్వనాథంకు ఘన నివాళులు

విశాలాంధ్ర - పలాస : పలాస పరిసర ప్రాంతాల్లో ఎంతో మంది పేద ప్రజలకు వైద్యసేవలు మరియు విద్యా సేవలు అందించిన శ్రీకాకుళం మాజీ పార్ల మెంటు సభ్యులు దివంగత డా.కణితి.విశ్వనాథం సేవలు మరువరానివని పట్టణ వైసిపి అధ్యక్షులు శిష్టు గోపి అన్నారు. మంగళవారం ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా పలాస లయన్స్ క్లబ్ ఆవరణలో ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన జిల్లా పేద విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు నాలుగు దశాబ్దాల కిందట పలాసలో పారిశ్రామిక శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి అనేక మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైల.వెంకటరావు(చిట్టి బాబు), పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ.సాయికృష్ణ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి.ఆనందరావు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస మండలం అధ్యక్షుడు దువ్వాడ.రవి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ తలగాన కిషోర్, నెయ్యల. శివ మొదలగువారు పాల్గొన్నారు.

ఘనంగా కిడ్స్ కాన్వొకేషన్

విశాలాంధ్ర - సోంపేట : పట్టణం లోని రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం కిడ్స్ కాన్వొకేషన్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పని చేయాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలం మాట్లాడుతూ చిన్నారులలో సృజనాత్మక శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి తోడ్పడే విధంగా ఈ విద్యావిధానం అమలు చేయడం ద్వారా వారి భావి జీవితానికి మెరుగులు దిద్దడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నార్తాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ వెంకటేష్, సీజీఎం వసంత, జీఎం కె.రమ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త సమస్యలు సృష్టిస్తే పోరాటం తీవ్రం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవట్లేదని, ఏ.పి. సి.ఓ.ఎస్ రద్దు చేసినట్లతే కార్మికు లందరినీ పర్మెనెంట్ చేయాలని ఏ.పి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్ పట్నాయిక్ డిమాండ్ చేసారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. పాత సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు తెచ్చి పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతు మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర కమిటీ పిలుపుతో చేపట్టిన నిరసన సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏపీసీఓఎస్ రద్దు చేస్తే కార్మికులందరిని పెర్మినెంట్ చేయ్యాలని, చనిపోయిన కార్మికుల కుటుంభంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని, రిటైర్మెంట్ బెనిపిట్స్ అందివ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మంగళ సత్తు, గంగాదర రదో, లక్ష్మణరావు, ఢిల్లీ, తదితర కార్మికులు పాల్గొన్నారు..

అయ్యప్ప ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాల వలస పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విశ్వావసు నామ సంవత్సర విదియ సందర్భంగా మంగళ వారం విశేష పూజ లు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో లోకకళ్యాణం, విశ్వా శాంతి చేకూరాలని కోరుతూ శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆవా ర్హార్చనా అభిషేకాలు జరిపినట్లు తెలియజేశారు. లలితా సహస్రనామ స్తోత్రము, పారాయణం, హెూమాలు నిర్వహించారు. ఈ పూజల్లో పట్టణానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి : బాధితుడు వేడుకోలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : కృష్ణాపురం రెవెన్యూ పరిధి మెయిన్ రోడ్ వెంకటే శ్వర ఆలయం వద్ద ఉన్న నా ఇంటిని తొలగించి కొంతమంది దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని, నా స్థలాన్ని నాకు అందించి నాకు న్యాయం చేయాలని స్థల యజమాని బాధితులు పుల్లేటికుర్తి వెంకటరమణ ఎమ్మార్వో, ఎస్సైల వద్ద వేడుకున్నాడు. గతంలో రెండుసార్లు తన ఆస్తిపై కొంతమంది దౌర్జ న్యంగా ఇంటిని తొలగించి విద్యుత్ మీటరు మిగిలిన సామగ్రిని ధ్వంసం చేశారని ఎంతో కష్టపడి ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని వారి వద్ద విన్నవించారు. గతంలో రెండు సార్లు దౌర్జన్యం చేసినప్ప టికీ పోలీస్ ఉన్నతాధి కారి ఆదేశాలతో దౌర్జన్యంగా నిలువరిం చారని, తిరిగి తన స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే దానిని అడ్డుకుంటున్నా రని ఎమ్మార్వో రాంబాబు వద్ద వాపోయాడు. సర్వే నెంబర్ 135లో 88.8 చదరపు గజాల స్థలాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు చలానా చెల్లించి మందస సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు నెంబర్ 1370/ 2023 భోగి రాజేశ్వరమ్మ, సూర్య ఆనంద్‌ల నుంచి క్రయం పొంది ఉన్నానని, అక్క డ విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబరు 14747 ఆనా డే ఏర్పాటు చేసు కున్నామన్నారు. ఆస్తితో సంబం ధం లేనటువంటి వ్యక్తులను నాతో జత చేసి బైం డోవర్ కేసులు నమోదు చేసేందుకు నోటీసు ఇచ్చారని నా స్థల ము పై నాకు బైండోవర్ ఎందు కు ఇచ్చి ఉన్నారో తెలియదు కానీ, ఆ నోటీసులు ఉప సంహరించు కోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తులు రెవెన్యూ అధికారి, పోలీస్ ఠాణాఅధికారి వారికి అందించినట్లు వెంకటరమణ తెలిపారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నర్తు. నేతాజి (27) కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నా డు. తండ్రి కొన్నేళ్ల క్రితం మరణించడంతో కుటుంబ పోషణ భారం. వృద్ధురాలైన తల్లిపై పడడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. తల్లి కిడ్నీని దానం చేసేందుకు ముందుకు వచ్చినా సర్జరీకి సుమారు రూ.10 లక్షలు ఖర్చుఅవుతుందని వైద్యులు చెప్పడంతో స్తోమతలేక ఊరుకున్నారు. విషయం తెసుకున్న బైరిపురం గ్రామ యువకులు మంగళవారం రూ.67,600 లు అందించారు. మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి బాధితుడిని ఆర్థికంగా సహాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో బైరిపురం గ్రామ యువకులు పాల్గొన్నారు.

సరసమైన ధరలకు వ్యవసాయ యంత్ర సేవలు

విశాలాంధ్ర - సోంపేట : సామాజిక యంత్ర సేవాకేంద్రాల ద్వారా సమీప రైతులకు సరసమైన ధరలకు యంత్ర సేవలు అందేలా చూడాలని వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన రావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈమండలం జగతికేశుపురంలో మంగళవారం సామాజిక యంత్ర సేవా కేంద్రాన్ని పరిశీలించారు. క్లస్టర్ స్థాయిలో వరికోత నూర్పు యంత్రాన్ని ప్రైవేటు ధరల కన్నా తక్కువకే అందించాలని చెప్పారు. యంత్ర నిర్వహణ, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

కొత్తూరు కేంద్రంలో టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు

ప్రారంభోత్సవ కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : మహిళలు కు జీవనోపాధి ఇచ్చే టైలేరింగ్ శిక్షణా కేంద్రం కొత్తూరు లో మంజూరు అయినట్లు వైస్ ఎంపీపీ లోతుగడ్డ తెలిపారుఆయన మాట్లాడుతూ కొత్తూరు మండల కేంద్రం లో టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ నీ ఎంఎల్ఏ మామిడి గోవిందరావు కృషి తో మంజూరు జరిగిందనీ అన్నారు.

పీపుల్ టెక్‌కు 11 మంది ఐతమ్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యా సంవ త్సరంలో బిటెక్ ఈసిఈ, సిఎస్ఈ, ఐటి, సిఎస్ఎం, ఈఈఈ కోర్సులు పూర్తిచేసిన 11 మంది విద్యార్థులు హైదరా బాదు కేంద్రంగా ఉన్న పీపుల్ టెక్లో ఉద్యో గాలకు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే విద్యాసంవత్సరంలో మొదటి విడతగా 7గురు బిటెక్ మెకానికల్ విద్యార్థులు ఎంపికగా, రెండవ దఫాలో తక్కిన బ్రాంచిల విద్యార్థులు 11 మందితో కలిపి మొత్తం 18 మంది ఒకే కంపెనీలో ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని డైరెక్టర్ పేర్కొన్నారు. వార్షిక వేతనంగా ఒక్కొక్కరికి రూ. 3లక్షల మేర పీపుల్ టెక్ చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, హెచ్ ఒడిలు, టిపిఒ డాక్టర్ ఎం.వి.వి.ఎస్ కుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఒడిశా బీర్లు తరలిస్తున్న వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఒడిశాలో నుండి తరలి స్తున్న మద్యాన్ని ప్రొబిషన్ & ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు. సి.ఐ పి.దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల మేరకు మంగళవారం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిశా నుండి ద్విచక్ర వాహనంలో పెదిని శంకర్ 48 బీర్లు తరలిస్తున్నట్లు గుర్తించి స్వాదీన పర్చుకుని కేసు నమోదు చేసారు.

ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తాం : జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమలచైతన్య

విశాలాంధ్ర - టెక్కలి : నూతన విద్యా సంవత్సరం 2025 -2026 ప్రారంభమయ్యే సమయానికి ఏ పాఠశాలలో కూడా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ తిరుమల చైతన్య అన్నారు. మండలంలోని పోలవరం ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతి పాఠశాల పరిధిలో తల్లిదండ్రులకు విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న విద్య గురించి కార్యక్రమాలు ఉపాధ్యాయుల ద్వారా చేయిస్తున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి ఏప్రిల్ 21 నుండి దరఖాస్తులు చేసుకోవడానికి అన్ని విధాల సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 2 లక్షల 44,869 విద్యార్థులు ఉన్నారని, అందులో 10వ తరగతి విద్యార్థులు 20వేల తొమ్మిది వందల మంది పరీక్షల రాసినట్లు తెలిపారు. అయితే నూతన విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 2లక్షల 50 వేల మంది విద్యార్థులు ఉండాలని లక్ష్యం పెట్టుకున్నట్లు డిఈఓ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలల్లో అనేక యాప్ ల ద్వారా పని జరుగుతుందని, దాన్ని ప్రభుత్వం ఒక్క యాప్ (లీప్) తోనే క్రమబద్ధీకరణ చేసి రాబోయే జూన్ 12వ తేదీ నుండి ఒక్క యాప్ ద్వారా పనులు చేసేటట్లు వీలు కల్పిస్తుందని అన్నారు. జిల్లా మొత్తం పైన అన్ని విద్యా తరగతులకు 50% పాఠ్య పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని స్పష్టం చేశారు. విద్యార్థుల సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలను మోడల్ ప్రైమరీగా మారుస్తామని, 6 7 8 తరగతిల విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలలకు తరలిస్తారని, 6 7 8 తరగతులు ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సంఖ్య 60 కంటే ఎక్కువగా ఉంటే దానిని హైస్కూల్ గా మారుస్తామని తెలిపారు. ఉపాధ్యాయ పోస్టులు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉంటాయని తెలిపారు. అలాగే ప్రతి పాఠశాలలో కూడా విద్యార్థులకు ఎలాంటిలోటు లేకుండా, ఉపాధ్యాయులు కొరత, బుక్స్, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్‌లు పాఠశాలలు ప్రారంభానికి ముందే అన్నీ విధాల ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సంఖ్య పెంచే విధంగా చూస్తున్నామని, త్వరలోనే అంటే ఈ నెలాఖరి లోగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో ఆయనతోపాటు ఎంఈఓ -1 డి తులసీరావు, ఎంఈఓ -2 డి చిన్నారావు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఒకేషన్స్ కోర్సులతో ఉపాధి

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరు విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమం

విశాలాంధ్ర - కొత్తూరు : ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రికల్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి సమగ్ర శిక్ష అద్వర్యంలో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమం నిర్వహించడ మైందని కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు లోని అయ్యాంగారు బేకరీ, విశాఖ బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ లో ఫుడ్ ప్రాసెసింగ్,నిఖిల్ ఎలక్ట్రికల్ సెంటర్‌లో ఎలక్ట్రికల్‌కు సంబంధించి ఇంటర్న్ షిప్ విజయవంతంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సులు అభ్యసించిన వారికి భవిష్యత్ లో మంచి ఉద్యోగా వాకాశాలు ఉంటాయని చెప్పారు ఈ కార్యక్రమం లో ఒకేషనల్ ట్రైనర్స్ శిమ్మ భరత్ కుమార్, వావిలపల్లి దుర్గారావు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తమ్మినేని అధ్యక్షతన బుధవారం 10 గంటలకు మండల సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆ ప్రకటనలో వివరించారు. ఈ సమావేశానికి గౌరవ ఎంపీటీసీ సభ్యులు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.